నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES

- తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం పంపిణీ
- మ్యానిఫెస్టోలో ప్రకటించిన పేదల పక్షపాతి సీఎం కేసీఆర్
- జిల్లాలో 2.41 లక్షల తెలుపు రేషన్ కార్డులు
- ప్రతి నెలా 5,400 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ
- ఇప్పటికే స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్‌వాడీల్లో సన్న బియ్యం భోజనం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు జనం జేజేలు



# పేదలకు సన్నబియ్యం

ప్రజా శ్రేయస్సును కోరే బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన మ్యానిఫెస్టోను రూపొందించింది. రాష్ట్రం రాక ముందు ఒక్కో వ్యక్తికి నాలుగు కిలోల బియ్యమే ఇచ్చేవారు. అవి దొడ్డు బియ్యం.. నూకలు కలిసినవి, మెరిగలు, మట్టి పెడ్డలుండేవి. వండుకుంటే ముద్ద అన్నం.. తినే పరిస్థితి ఉండేదికాదు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఒక్కొక్కరికీ ఆరుకిలోల చొప్పున నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో తెలంగాణ అన్నపూర్ణ పథకం కింద సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. వికారాబాద్ జిల్లాలో 2.41 లక్షల తెల్లరేషన్ కార్డులుండగా, 575 రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెలా 5,400 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ కార్డుదారులందరికీ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే సన్న బియ్యం పంపిణీ జరుగనున్నది. ఇప్పటికే స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్‌వాడీల్లో సన్నబియ్యం భోజనం పెడుతుండగా, పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న నిర్ణయానికి బీఆర్ఎస్‌ను గెలిపించుకుని తీరుతామంటూ జనం జేజేలు పలుకుతున్నారు.

– వికారాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)



మన కోసం మ్యానిఫెస్టో

సెంటర్ స్ప్రెడ్‌లో..


రాంపూర్ గ్రామంలో తాతతో ఎమ్మెల్యే ఆనంద్ ఆత్మీయ సంభాషణ

# ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు..

- డప్పుచప్పుళ్లతో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన స్వాగతం
- ఊరూరా బోనాలు, బతుకమ్మ, ఎడ్లబండ్ల ర్యాలీలు
- వేలాదిగా తరలివస్తున్న మహిళలు, యువతీయువకులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలుగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యేలు
- గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను వివరిస్తున్న గులాబీ దళం
- గులాబీ పార్టీకి జైకొడుతున్న సబ్బండ వర్ణాలు

గెలుపే లక్ష్యంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డిలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఊరూరా డప్పుచప్పుళ్లతో అభ్యర్థులకు ఘన స్వాగతం లభిస్తున్నది. బోనాలు, బతుకమ్మలతో మహిళలు నీరాజనం పడుతుండగా, ఎడ్ల బండ్లు, బైక్ ర్యాలీలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వేలాదిగా తరలివస్తున్న మహిళలు, యువతీయువకులు, పార్టీ శ్రేణులు 'జై తెలంగాణ, జైజై కేసీఆర్, కారు గుర్తుకే మన ఓటు' అంటూ పల్లెలు ప్రతిధ్వనించేలా నినాదాలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలుగా ముందుకు సాగుతున్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నారు. పింఛన్లు రూ.6016లకు పెంపు, ఆరోగ్య రక్ష రూ.15 లక్షలకు పెంపు, రైతుబంధు సాయం రూ.16 వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో మరింత బలం, బలగం పెరుగుతున్నది.

– వికారాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..


తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి పింఛన్ డబ్బులను అందజేసి ఆశీర్వదిస్తున్న ముస్లిం మహిళ


వికారాబాద్ మున్సిపల్ పరిధిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ప్రవాహంలా చేరికలు

- నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యేలు
- బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లోకి చేరికలు
- నూతనోత్తేజంతో ముందుకెళ్తున్న గులాబీ దళం
- గెలుపు ఖాయమేనంటున్న జనం

8


పూడూరులో బీఆర్ఎస్ పార్టీలో చేరినవారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి